మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంఈఓ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండల కేంద్రమైన తాళ్లూరులోని ఊటుకూరు కోటయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని మంగళవారం మండల విద్యాశాఖ అధికారి గురజాల సుబ్బయ్య పరిశీలించారు. ఆయన మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుతున్నట్లు గుర్తించారు. తదుపరి భోజన పదార్థాలను రుచి చూచి పూర్తి నాణ్యత ప్రమాణాలతో మధ్యాహ్న భోజన పథకం అమలుపరచు బడుతున్నట్లు ఆయన గుర్తించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ భవాని, సీఆర్పీలు, విద్యాశాఖ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలిపిన గుంటయ్య

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రకాశం నెల్లూరు చిత్తూరు జిల్లాలకు నుండి ఎమ్మెల్సీగా గెలుపొందిన పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిని నెల్లూరులో తన నివాసం నందు కనిగిరి నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల అధ్యక్షులు గుంటయ్య కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించాలని వారికి కావలసిన అవకాశాలను కల్పించాలని ఆయనను కోరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కనిగిరి ప్రైవేట్ పాఠశాలల బృందం మాంటిసోరి కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి, గోమతి స్కూల్ కరస్పాండెంట్ ప్రసాద్‌రెడ్డి హనీ స్కూల్ కరస్పాండెంట్ కృష్ణారెడ్డి, సాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ కరస్పాండెంట్ ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్ద విద్యార్థులకు వరం

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థుల కొరకు ప్రవేశపెట్టిన గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగిజావ పంపిణీ విద్యార్థుల పట్ల వరమని దర్శి మండల పరిషత్ అధ్యక్షురాలు గొల్లపాటి సుధారాణి అన్నారు. మంగళవారం రాజంపల్లి అన్నవరం పాఠశాలలో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. ఎంఈఓ రఘు రామయ్య మాట్లాడుతూ దర్శి మండలంలో 83 పాఠశాలలో 6599 మందిని విద్యార్థిని విద్యార్థులకు గోరుముద్దల భాగంగా రాగి జావా పంపిణీ చేయడం జరిగిందని చెప్పారు. దర్శి మండలం పోతకమూరు పాఠశాలలో వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి కార్యక్రమం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రవేశపెట్టిన గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా రాగిజావ పంపిణీ ఎంతో ఉపయోగమని విద్యార్థిని విద్యార్థులకు మంచి పౌష్టి కాహారమని ఆయన అన్నారు. రాజంపల్లి పంపిణీ కార్య క్రమంలో ఎంఈఓ రఘురామయ్య ప్రధానో పాధ్యాయులు రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : నాణ్యమైన విద్యతోపాటు పిల్లల సంపూర్ణ ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ చెప్పారు. 'జగనన్న గోరు ముద్ద' పథకంలో భాగంగా విద్యార్థులకు రాగిజావ అందించే కార్య క్రమాన్ని మంగళవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన ఈ కార్య క్రమంలో జడ్పీ చైర్పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల్లో అధునాతన వసతులు కల్పించడంతోపాటు జగనన్న గోరు ముద్ద పథకం ద్వారా విద్యార్థులకు ప్రతిరోజూ మధ్యాహ్నం రోజుకు ఒక రకం పౌష్టికాహారం అందిస్తున్నట్లు తెలిపారు. దీనికి అదనంగా రక్తహీనతను నివారించి శారీరకంగా మరింత దృఢంగా ఉండడానికి ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతి మంగళ, గురు, శని వారాలలో ఉదయం పూట రాగిజావను కూడా విద్యార్థులకు ఇచ్చేలా చర్యలు తీసు కుంటున్నట్లు వివరించారు. జిల్లాలోని 2,371 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠ శాలల్లో ఉన్న 2,00,565 మంది విద్యార్థులకు రాగిజావ ఇస్తున్నట్లు చెప్పారు. మెరుగైన విద్యా వసతులు కల్పించి పోష కాహారం అందిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలవల్ల జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన అన్నారు. బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విద్యారంగానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత మేరకు రాగిజావ అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆమె కోరారు. కలెక్టరు, జడ్పీ ఛైర్మన్ విద్యార్థులకు రాగిజావను అందించారు.

తుది దశకు భూసేకరణ పనులు

వివిధ ప్రాజెక్టులకు భూసేకరణ పనులు దాదాపు తుది దశకు చేరినందున పెండింగ్ పనులను కూడా త్వరగా పూర్తి చేసి రెవిన్యూ యంత్రాంగం మొత్తం రీసర్వేపై మరింత దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. భూసేకరణ సంబంధిత అంశాలపై మంగళవారం కలెక్ట రేట్‌లోని స్పందన హాలులో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గుండా వెళ్తున్న రోడ్డు, రైలు మార్గాల నిర్మాణం, విస్తరణకు భూసేకరణ పనులు 90 శాతానికి పైగా పూర్తయ్యాయన్నారు. మిగతా పనులను కూడా వేగవంతం చేయాలని చెప్పారు. ఈ విష యాలపై రైతులకు ముందుగానే సమాచారం ఇవ్వాలని చెప్పారు. భూసేకరణ ప్రక్రియను త్వరగా ముగించి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న రీసర్వే కార్యక్రమంలో రెవిన్యూ యంత్రాంగం మరింత సమయం కేటాయిం చాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది మరింత భాగస్వామ్య మయ్యేలా తహశీల్దార్లు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.

పౌష్టికాహారమే పరమఔషదం

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : బడి పిల్లలకు పౌష్టికాహారమే పరమ ఔషధమని ఎంపీటీసీ ఉడుముల వెంకట సుబ్బారెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం స్థానిక హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా అదనపు పౌష్టికాహారంగా విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ ఉడమల వెంకట సుబ్బారెడ్డి, సర్పంచ్ కత్తి రాజారావు,ఉప సర్పంచ్ కత్తి కిషోర్ బాబులు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వేసవికాలం శీతల పానీయాల కన్నా రాగి జావ అత్యుత్తమ ప్రయోజనాలను కలిగిస్తుం దనీ, రాగులలలో ఉన్నటువంటి ప్రోటీన్స్, పాలీఫినాల్స్ మరియు యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని అన్నారు.అలానే పాఠశాల విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే కార్య క్రమాలలో రాగిజావ పంపిణీ బృహత్తరమైనదని, విద్యార్థుల శారీరక, మానసిక పరిపక్వతకు బహుళ ప్రయోజనంగా ఉంటుందని అన్నారు. మరెక్కడలేని విధంగా ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఎన్నో సదుపాయాలను కల్పించిందని అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కే సురేష్‌బాబు మండల విద్యాధికారి పెద్దిరాజు పాల్గొన్నారు.

ఇసుక టిప్పర్ బోల్తా -డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-తాళ్లూరు : ఇసుక నింపుకొని వస్తున్న టిప్పర్ అదుపుతప్పి పొలాలలో బోల్తా పడగా టిప్పర్ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మంగళవారం మండల కేంద్రమైన తాళ్లూరుకు దగ్గరలోని అవిసన వారి పాలెం సమీపంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం ఇసుక టిప్పర్ అవిసన వారి పాలెంలో ఇసుక నింపుకొని తాళ్లూరు వైపు వస్తుండగా టిప్పర్ అదుపుతప్పి పొలాలలో బోల్తా కొట్టింది. దీంతో టిప్పర్ డ్రైవర్ చీమకుర్తికి చెందిన సుబ్బారావు అక్కడికక్కడే మృతి చెందాడు. టిప్పర్ క్లీనర్ స్వల్ప గాయాలతో చుట్టుపక్కల వారికి కేకలు వేయడంతో వారు రక్షణ చర్యలు చేపట్టినప్పటికీ డ్రైవర్ సుబ్బారావు అప్పటికే మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడం, తాళ్లూరు, అవిసనవారి పాలెం రోడ్డు మెటల్ రోడ్డు కావడం రోడ్డు మెత్తగా ఉండడంతో టిప్పర్ బోల్తా పడి ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ట్రిప్పర్ బోల్తా పడిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తులో అన్ని విషయాలు తెలియాల్సి ఉంటుంది.

కార్మిక సంక్షేమ బోర్డును కొనసాగించాలి

ఏఐటీయూసీ నేత అందె డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : కార్మిక సంక్షేమం కోసం గత ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్మిక సంక్షేమ బోర్డును తిరిగి కొనసాగించాలని మార్బుల్స్ టైల్స్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు (ఏఐటీయూసీ) అందె నాసరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ మార్బుల్స్ అండ్ టైల్స్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ కె.మహబూబ్ బాష అధ్యక్షతన మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తొలుత స్థానిక ఆర్టీసీ డిపో వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మిక జెండాను నాసరయ్య ఆవిష్క రించారు. అనంతరం జరిగిన సమావేశంలో నాసరయ్య మాట్లాడుతూ కార్మిక సంక్షేమమే తమ సంక్షేమమని పదే పదే ప్రకటించే రాష్ట్ర ప్రభుత్వం ఆచరణలో అందుకు విరుద్ధంగా పనిచేస్తుందని విమర్శించారు. కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కులకు భంగం కలిగించే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకొస్తూ వారి భవిష్యత్తుకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నాయని విమర్శించారు. ముఖ్యంగా రాష్ట్రంలో లక్షలాదిమంది కార్మికుల సంక్షేమం కోసం గతంలో పాలకవర్గం ఏర్పాటుచేసిన కార్మిక సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేసిందని, అంతేకాకుండా అందులో ఉన్న ఎనిమిది వందల కోట్ల రూపాయల నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర శాఖలకు మళ్ళించి కార్మిక లోకానికి తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు, ముఖ్యంగా భవనిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు గతంలో ఏదైనా ప్రమాదం సంభవిస్తే వారికి ఆ సంక్షేమ బోర్డు నుండి ఆర్థిక సహకారం అందేదాని, అయితే బోర్డును ఎత్తివేయడంతో నేడు ఎలాంటి సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా బిజెపి పాలకవర్గం కార్మికుల ప్రయోజనాలకు గండి కొట్టే విధంగా నూతన చట్టాలను తీసుకొస్తూ, మరోవైపు యాజమాన్యాలకు అనుకూలంగా చట్టాలను రూప కల్పన చేస్తుందని నాసరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాల వలన భవిష్యత్తులో కార్మికులు తమ హక్కులను కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. కార్మిక హక్కుల కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు కొనసా గించాలని నాసరయ్య పిలుపునిచ్చారు. జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్ కె.కాశిం మాట్లాడుతూ ఐక్య ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని, అందుకు అనుగుణంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపట్టాలని కార్మికులకు పులుపునిచ్చారు. రాష్ట్రంలో వివిధ రంగాలలో పనిచేస్తూ ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతూ రాష్ట్ర సంక్షేమ బోర్డు కు ఆర్థిక సహాయం కోరుతూ 32 వేల మంది కార్మికులు దరఖాస్తు దరఖాస్తు చేసుకున్నారని అన్నారు. కావున వీరందరికీ తక్షణమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్బుల్స్ అండ్ టైల్స్ వర్కర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎస్ వెంకటేశ్వర్లు. జె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఎం అనిల్, సహాయ కార్యదర్శి సిహెచ్ బ్రహ్మం, డి. మహబూబ్ సుభాని, కోశాధికారి పటాన్ సుభాని, యజమానుల అసోసియేషన్ నాయకులు సాగర్ పాల్గొన్నారు.

వేసవి తాపం నుండి పోలీస్ సిబ్బంది సంరక్షణకు చర్యలు

ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : సిబ్బంది సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా వేసవి తాపం నుండి ట్రాఫిక్ సిబ్బంది రక్షణ పొందేందుకు వారికి జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ సమ్మర్ వెల్ఫేర్ కిట్లను జిల్లా పోలీస్ కార్యాలయంలో అందచేశారు. ఈ సమ్మర్ కిట్‌లో ఎండ తీవ్రత నుండి కాపాడే ట్రాఫిక్ హెల్మెట్, సమ్మర్ హ్యాట్స్, సన్/కూలింగ్ గ్లాసెస్, చల్లదనం ఉంచే వాటర్ బాటిళ్లు, అలాగే రాత్రి సమయాల్లో ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బందికి ప్రమాదాలు జరక్కుండా లైటింగ్ బ్యాటన్ మరియు రేడియం రిఫ్లెక్టింగ్ సేఫ్టీ జాకెట్స్ ఉన్నాయి. ఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ సిబ్బంది నిత్యం మండుటెండలో విధులు నిర్వహించడం చాలా కష్టంగా ఉంటుందని, తీవ్రమైన ఎండల్లో దుమ్ము, ధూళి లెక్కచేయకుండా విధులు నిర్వర్తించే వారికి వేసవి తాపం నుండి స్వీయ రక్షణ చాలా అవసర మని, ఎండకు డీహైడ్రేషన్ కాకుండా నీరు బాగా తాగాలని, వేసవి కాలంలో అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమంలో ఎంతో శ్రద్ధ తీసుకుంటూ వేసవిలో నాణ్యమైన సమ్మర్ కిట్‌ను అందించిన జిల్లా ఎస్పీ సిబ్బంది ధన్యవాదాలు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ట్రాఫిక్ డిఎస్పీ వి.శ్రీనివాసరావు, డిఎస్బీ డీఎస్పీ బి.మరియాదాసు, ఎఆర్ డిఎస్పీ వెంకటేశ్వరరావు, తాలూకా సీఐ శ్రీనివాసరెడ్డి, ఆర్ఐలు శ్రీహరిరెడ్డి, హరిబాబు, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-కనిగిరి : ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిజావ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఎంఈఓ రమణరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ అబ్దుల్ గఫూర్, ఎస్ యంసి చైర్మన్ సరితారెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించాలని ముఖ్యమంత్రి గోరుముద్దలో రాగి జావా వారానికి మూడు రోజుల పాటు ఇస్తారని అన్నారు.

నేటి నుంచి కృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఉచిత ఓపీ

- రాయితీపై వైద్య పరీక్షలు, మందులు
- సమావేశంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం.కృష్ణారావు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక సుందరయ్య భవనం రోడ్డులోని కృష్ణా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ 15వ వార్షికోత్సవం పురస్కరించుకొని ఉగాది నుండి దసరా వరకు ఉచిత ఓపీతో పాటు ల్యాబ్ పరీక్షలలో, వైద్య పరీక్షలలో, మందులలో రాయితీ ఇవ్వను న్నట్లు హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఎం కృష్ణారావు పేర్కొన్నారు. హాస్పిటల్ ఆవరణంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం డాక్టర్ ఎం.కృష్ణారావు మాట్లాడుతూ హాస్పిటల్ 15వ వార్షికోత్సవంతో పాటు, తన తండ్రిన ముండ్లమూడి అంజయ్య 12వ వర్ధంతిని పురస్కరించుకొని ముండ్ల మూరి అంజయ్య మెమోరియల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత ఓపి, వైద్య పరీక్షలలో రాయితీలు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ షుగర్ అనేది వ్యాధి కాదని, అయితే దానిని సక్రమంగా నియంత్రించలేని కారణంగా కిడ్నీ, గుండె, కంటి, ఊపిరి తిత్తులు, మెదడు సంబంధిత భాగాలపై, కాలి గాయాలపై దుష్ప్రభావం పడే అవకాశం ఉంద న్నారు. అందువల్ల షుగర్‌ని ప్రతి ఒక్కరూ నియంత్రణలో పెట్టుకో వాల న్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మందులు తెచ్చుకునే వారికి సైతం షుగర్ వ్యాధికి ఉచిత ఓపిపై ఉచిత వైద్యం అందించినట్లు పేర్కొన్నారు. అలాగే కళ్ళ, కిడ్నీ, గుండె, బిపి, థైరాయిడ్, ఎము కలు, జనరల్ శాస్త్ర చికిత్సలు, పెయిన్ మేనేజ్మెంట్, షుగర్ కాలి గాయాలు, సిజేరియన్ ఆపరేషన్, జనరల్ సర్జరీలు అతి తక్కువ ఖర్చుతో చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని ప్రజలు ఈ అవ కాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై ఉక్కుపాదం

- మోడిఫైడ్ సైలెన్సర్లలను రోడ్ రోలర్‌తో ధ్వంసం

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ఎస్పీ మల్లిక గర్గ్ ఆదేశాల మేరకు ఒంగోలు టౌన్ పరిధిలో విపరీతమైన ధ్వని పుట్టించే సైలెన్సర్ల బైకర్లపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఒంగోలు టౌన్‌లో తనిఖీ చేపట్టి ద్విచక్ర వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్ల ద్వారా అధిక శబ్దం చేసే 120 సైలెన్సర్ లను వాటిని ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు గారు ఒంగోలులోని అద్దంకి సెంటర్ వద్ద రోడ్ రోలర్‌తో ధ్వంసం చేశారు. ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ మాట్లాడుతూ మోటార్ వాహనాల చట్టం నిబంధనలు ఉల్లంఘించి వాహన తయారీదారులు ఇచ్చిన సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్లతో ప్రయాణించే వాహనాలను ఉపేక్షించమన్నారు. బైకులకు విపరీత శబ్దాన్నిచ్చే సైలెన్సర్ అమర్చుకుని శబ్ద కాలుష్యం సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడమే కాకుండా జరిమానా విధిస్తామని, వాహనాలకు మాడిఫైడ్ సైలెన్సర్లను విక్రయించే షాపుల యజమానులు, వాటిని బిగించే మెకానిక్‌లపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బైకులకు కంపెనీలు నిర్దేశించిన సైలెన్సర్స్ తీసేసి వేరే సైలెన్సర్లను మార్చడం వలన ధ్వని, గాలి కాలుష్యం జరుగుతుందని, అంతేగాక బైకు పికప్, మైలేజ్ తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని, కావున ఎవరరూ కూడా మోడిఫైడ్ సైలెన్సర్లను వాడరాదని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు మరియు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, వాహనాలకు రణగొణ ధ్వనులు చేసే సైలెన్సర్ అమర్చుకొని ప్రజలకు, తోటి ప్రయాణికులకు అసౌకర్యం కల్గించకుండా బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు.

జగనన్న గోరుముద్దతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం

విశాలాంధ్ర-ముండ్లమూరు : విద్యార్థుల అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా జగనన్న గోరుముద్ద పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందని ఎంపీపీ సుంకర సునీత బ్రహ్మానందరెడ్డి అన్నారు. ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా రాగి జావా కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల్లో కష్టపడి చదివితే ఉజ్జల భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని జగనన్న గోరుముద్ద కార్యక్రమాన్ని మరింత నాణ్యతగా పెంచుతూ ప్రభుత్వం జీవో జారీ చేసిందన్నారు. ప్రతి పాఠశాలలో భోజనం తో పాటు అదనంగా రాగి జావను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఎంఈఓ జి చంద్రమోహన్ మాట్లాడుతూ విద్యారంగంలో విద్యార్థులకు భావి ప్రపంచంలో పోటీపడుతూ ముందుకు తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నామన్నారు. రోజు మెనూలో పిల్లలకు భోజనం పెడుతున్నామని తెలిపారు. ముండ్లమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ సుజాత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వారంలో ఐదు రోజులు పాటు ఉడికించిన గుడ్లు మూడు రోజులపాటు చిక్కీలు మరో మూడు రోజులపాటు మంగళవారం, గురువారం, శనివారాల్లో రాగిజావ ఇవ్వనున్నట్లు తెలిపారు. శంకరాపురం సర్పంచి కూరపాటి మహేశ్వరి నారాయణస్వామి మాట్లాడుతూ చిన్నారులకు రుచికరంగా ఆహారం అందివాలన్నారు. విద్యార్థులు మేదో వికాసం పెంపొందించడానికి ఎన్నో చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. పూరి మెట్ల సర్పంచి ఓగులూరి రామాంజి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులకు దుస్తులు, బ్యాగులు, మధ్యాహ్న భోజనం రాగి జావా, పుస్తకాలు, బూట్లు, ఎన్నో పథకాలు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్కే హాజరత్ అలీ, మేదరమెట్ల శ్రీనివాసరావు, ప్రభావతి, భారతి, నరసింహారావు, భావన్నారాయణ, బాబురావు, నాగేశ్వరరావు, జ్యోతి, విజయ నిర్మల, చక్రపాణి, జి పిలిపిరెడ్డి. జి ఎలీషా, ఎన్ అరుణ కుమారి, శారద, బి చంద్రశేఖర రావు, పాల్గొన్నారు.

26న మెగా మల్టీ మెడికల్ క్యాంపు

విశాలాంధ్ర-దర్శి : దర్శి పట్టణంలో పిజియస్ కాంప్లెక్స్ నందు ఈ నెల 26 తేదీన మన రోటరీ మన దర్శి మన ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ దర్శి వారి ఆధ్వర్యంలో మెగా మల్టీ మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సానికొమ్ము తిరుపతిరెడ్డి, రెడ్డిమాసు శ్రీనివాసరావులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకావాలని దర్శి డిఎస్పి నారాయణస్వామిరెడ్డిని ఆహ్వానిం చారు. అనంతరం పాంప్లెంట్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా మెడికల్ క్యాంపును దర్శి మరియు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం వివరాలను డాక్టర్ కోటిరెడ్డి వివరిస్తూ కంటి చెవి ముక్కు స్త్రీల వైద్యనిపులు కిడ్నీ వ్యాధిని పనులు హీరో ఆంధ్రాలజిస్ట్ న్యూరో సర్జన్ ఫలపనాలజిస్ట్ యూరాలజిస్ట్ బిపి షుగర్ గ్యాస్ జనరల్ వ్యాధుల వైద్య నిపుణులు శిబిరానికి వస్తున్నారని చెప్పారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఈ శిబిరం కొనసాగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సోము దుర్గారెడ్డి, కర్ణ రమణారెడ్డి, రాజారెడ్డి, పేరిరెడ్డి, పలువురు రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రభుత్వ పాఠశాలలో రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ రామణ మహాలక్ష్మి ప్రారంభించారు. మంగళవారం మండలంలోని నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాగిజావను ఆమె చేతుల మీదుగా అందించి ప్రారంభించారు. మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పౌష్టికాహారం అందించడంలో భాగంగా ఈ రాగు జావను ఇవ్వడం జరుగుతుందని అన్ని స్కూళ్లలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని విద్యార్థులు చక్కగా వినియోగించుకొని పిల్లలు తమ ఆరోగ్యాన్ని బలపరుచుకోవచ్చని అన్నారు. అంతేకాక నేటి తరంలో అనేకమైన రోగుల బారిన పడకుండా ఇటువంటి పౌష్టికాహారం అందించడంతో విద్యార్థులు రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఈ కార్య కమంలో మాజీ జెడ్పిటిసి రామణ తిరుపతిరెడ్డి, నాగూర్ యాదవ్, చార్జి మెమో రియల్ చారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షులు దేవ సహాయం, సింగర్ విండో అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వర్లు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సచివాలయ కన్వీనర్ పోల్లా సుబ్రమణ్యం, ఎంపీటీసీ పాప బత్తిని నాగేశ్వరరావు, జాల పాలెం సర్పంచ్ శ్యామల కృష్ణారెడ్డి దమ్ము కేశవులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ మార్కాపురం ఆరవ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
జీ.డబ్ల్యు.ఓ.పి 2/2023

తుంబేటి సత్యం అండ్ అనదర్ - పిటీషనర్
వర్సెస్
తలపాటి ఏసయ్య - రెస్పాండెంట్

పైన చెప్పబడిన గౌరవ కోర్టులో మార్కాపురం మండలం మార్కాపురం పట్టణం డోర్ నెంబర్ 10/1050 - జడ్ - 53-7-ఏ నానా జాతుల పేట రెవెన్యూ బోర్డు నెంబర్ 10 నందు నివసిస్తున్న **పిటీషనర్ మిట్నాల సత్యవతి అలియాస్ వెంకట చెన్న సత్యవతికి** మైనర్ గార్డియన్‌గా ఉంటూ సదరు వెంకట చెన్న సత్యవతికి తమ తల్లిదండ్రులు ద్వారా సంక్రమించిన ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని తన యొక్క పై చదువుల కొరకు మరియు ఆమె సంక్షేమము కొరకు అమ్ముటకు నిశ్చయించి మార్కాపురం మండలం భూపతిపల్లె గ్రామంనకు చెందిన తలపాటి ఏసయ్య తండ్రి అల్లూరయ్య గారికి **4,65,000** రూపాయలకు ఒప్పంద పత్రము రాయించి ఇచ్చి గౌరవ కోర్టు తీర్పు తరువాత రిజిస్ట్రర్ చేయదలచినందున ఈ విషయములపై ఎవరికైనను అభ్యంతరములు ఉన్న యెడల **19-04-2023**వ తేదీన గౌరవ కోర్టు ముందు హాజరై తమ యొక్క ఆక్షేపణలు తెలియచేయవలసినదిగా కోరడమైనది. అట్లు కాని పక్షమున మీ పరోక్షముగా గౌరవ కోర్టు వారి తీర్పును అనుసరించవలయునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూల్ : సర్వేనెంబర్ 404/1 మార్కాపురం సబ్ రిజిస్ట్రర్ ఆఫీసు 60 చదరపు గజములు
తూర్పు : భీమబోయిన పద్మ స్థలం
పడమర : మిట్నాల కేశవ స్థలం
ఉత్తరం : 15 అడుగులు వెడల్పు రస్తా
దక్షిణం : దూదేకుల కాసుమయ్య స్థలం

సూతలపాటి దేవరాజు,
పిటిషనర్ తరపు అడ్వకేట్, మార్కాపురం

రోగులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విజయ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ప్రాంతీయ వైద్యశాలలో మంగళవారం 35 మంది రోజులకు రోగులకు పౌష్టికాహారం ఐరన్ సిరప్‌లు, బెడ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే దృక్పథంతో ఈ ట్రస్టు అనేక సేవా కార్యక్రమాలను మన ప్రాంతంలో చేస్తుందని అన్నారు. ఇలాంటి సేవలు సమాజానికి ఎంతో అవసరమని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ ఎస్. విజయ్ కుమార్, వైస్ చైర్మన్ నిరీక్షణమ్మను కూడా ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, శ్రీనివాసరావు, సోషల్ వర్కర్ తిరుమలయ్య పాల్గొన్నారు.

జగనన్న గోరుముద్దతో రుచికరమైన భోజనం

- సర్పంచి గుద్దెపోగు రమేష్

విశాలాంధ్ర-పెద్దారవీడు : జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతిరోజు విద్యార్థులకు రుచికరమైన మోనూతో బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని మండల సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు, సుంకేసుల సర్పంచి గుద్దెపోగు రమేష్ అన్నారు. మండలంలోని సుంకేసుల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక స్పెషల్ మరియు జనరల్ పాఠశాలలో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో రాగిజావను సర్పంచి రమేష్ చేతుల మీదుగా ఉపాధ్యాయులు, పిఎంసి చైర్మన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ విద్యార్థుల్లో పౌష్టికతను పెంచేందుకు రక్తహీనతను తగ్గించేందుకు మధ్యాహ్నం భోజనంలో రాగిజావ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. గత ప్రభుత్వంలో ఉడికి ఉడకని అన్నం, రుచిపచీ లేని కూరలతో ఒకే రకమైన మధ్యాహ్న భోజనం ప్రతిరోజు సరఫరా చేయడంతో విద్యార్థులు తినలేక అవస్థలు పడ్డారని గుర్తు చేశారు. జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15వైరైటీలు, ఐదు రోజులపాటు గుడ్లు, 3రోజులపాటు చిక్కీ,ఈరోజు నుండి 3 మూడు రోజులు రాగిజావ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం జావాను తాగి రూచి చుశారు. ఈ కార్యక్రమంలో పిఎంసి చైర్మన్ దర్శనం గురవయ్య, నారారెడ్డి కొల్లెపోలురాజు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, కళాధర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలువురు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో మంగళవారం జరిగిన మండల టిడిపి కార్యకర్తలు సమావేశ నికిహాజరైన మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో మంగళవారం నాగంపల్లి గ్రామానికి చెందిన తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి కొనకనమిట్ల గ్రామానికి చెందిన పానుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి పట్రా వెలుగొండయ్య నిశనం పెద్ద గురవయ్య ఇంకా పలువురు కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి నారాయణరెడ్డి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు బాబురావు మాజీ ఏఎంసి చైర్మన్ చెప్పిడి రామలింగయ్య కనకం నరసింహారావు కాశిరెడ్డి భాషాపతి నాయుడు వేంపాటి శ్రీకాంత్‌రెడ్డి కాటమరాజు డేవిడ్ పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నారి కట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు మంగళవారం ఎంపీపీ మురళికృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏ ఏడుకొండలు ఎంఈఓ ఎస్కె దాంగి షరీఫ్ రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బలం రాగి జావ

విశాలాంధ్ర-వెలిగండ్ల : రాగి జావా విద్యార్థులు తాగడం వల్ల బలాన్ని పొందవచ్చని రాళ్లపల్లి సర్పంచ్ గోన సుదర్శన్ అన్నారు. మంగళవారం మండలంలోని రాళ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాగి జావను తాగడం ఎంతో శ్రేయస్కరమని పిల్లలు చిన్న వయసు నుంచి ద ృఢంగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలఎస్సీ సెల్ అధ్యక్షులు గోన జేమ్స్ ఎంపీటీసీ గిద్ద తిరుపతమ్మ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో ఆదర్శవంతులు కమ్యూనిస్టులే

- ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మారాలి
- ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-మద్దిపాడు : ప్రస్తుత సమాజంలోని రాజకీయ పరిస్థితులు మారాలని ప్రజల పక్షాన ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తులు కరువయ్యారని నేటి సమాజానికి ఆదర్శవంతులు కమ్యూనిస్టులేనని రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని పెద కొత్తపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యులు మరియు మాజీ గ్రామ సర్పంచి సీనియర్ సీపీఐ నాయకులు కామ్రేడ్ నల్లూరి రామస్వామి 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఏర్పాటు చేసిన సంస్మరణ సభను పెద్దకొత్తపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి కామ్రేడ్ నల్లజర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పెదకొత్తపల్లి గ్రామం లోని కామ్రేడ్ నల్లూరి రామస్వామి విగ్రహం వద్ద సీనియర్ సీపీఐ నాయకులు గోగినేని వెంకటేశ్వ రరావు (రావు) సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పోరాట యోధులు మాజీ ఎంపిటిసి సభ్యులు కామ్రేడ్ నల్లూరి రామస్వామి విగ్రహానికి రాష్ట్ర సిపిఐ సీనియర్ నాయకులు ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవా ధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), జిల్లా సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు, జిల్లా సిపిఐ సమితి సభ్యులు మద్దులూరి అంజయ్య, ప్రజా నాట్యమండలి గాయకులు పావులూరు అంజయ్య, కామ్రెడ్ నల్లూరి రామస్వామి సతీమణి అన్నపూర్ణ పలువురు సిపిఐ నాయకులు అభి మానులు పూలమాలలు వేసి జోహార్లర్పించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి గౌరవ అధ్యక్షులు సీనియర్ సీపీఐ నాయకులు కామ్రేడ్ నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ ప్రతి ఒక్క వ్యక్తి కుటుంబం పట్ల ఉద్యోగం పట్ల సమాజం పట్ల అంకిత భావాన్ని కలిగి ఉండి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు. ప్రస్తుత సమాజంలో రాజకీయాలు కలుషితమై భయానక పరిస్థితులు ఏర్పడ్డాయని ఆయన అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఏ పార్టీలో ఉన్నా కూడా సమాజం కొరకు సేవాదృక్పథంతో పని చేసేవారని ఆయన గుర్తుచేశారు. కామ్రేడ్స్ నల్లూరి రామస్వామి నీతి నిజాయితీ అంకితభావం కలిగిన అటువంటి వ్యక్తిని నేటి సమాజానికి ఆదర్శవంతుడని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున స్థానికగా ఎంపీటీసీ గాను గ్రామ సర్పంచాను ఎన్నుకున్న బడి

నిజాయితీతో నిబద్ధతతో పెద్ద కొత్తపల్లి గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేసినటువంటి మహనీయుడని వ్యక్తిగతంగానూ, పార్టీపరంగానూ, సమాజంలోని అసమానతలను తొలగించేందుకు కృషిచేసినటువంటి మహోన్నత మైన అటువంటి వ్యక్తి అని ఆయన గుర్తుచేశారు. సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ఇప్పుడు ప్రకాష్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం కేంద్రంలో ఉన్నటు వంటి బిజెపి ప్రభుత్వం కార్పోరేట్ వ్యక్తులకు పేద మధ్యతరగతి వాళ్లను ఆర్థికపరంగా చితికి పోయే విధంగా సంస్కరణ తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు ప్రస్తుత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్యాయాలకు అక్రమాలు దళితులపై దాడులు ఒడికట్టిందని రాష్ట్రం ఆర్థికంగా వెనకబడిందని ఆయన గుర్తుల చేశారు. సంస్మరణ సభకు అతిథులుగా హాజరైన సభాధ్యక్షులు నల్లజర్ల శ్రీనివాసరావు రిటైర్డ్ టీచర్ మన్నం సుబ్బారావు మన్నం హనుమంతరావు గోగినేని వెంకటేశ్వ రరావు పలువురు కామ్రేడ్ నల్లూరి రామస్వామితో ఉన్నటువంటి వ్యక్తిగత పరిచయాలు ,ఆయన సమాజానికి చేసినటువంటి సేవాకార్యక్రమాలు, రాజకీయ పదవుల్లో గ్రామ అభివృద్ధికి ఆయన చేసినటువంటి కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మారెళ్ళగుంట పాలెం గ్రామ సిపిఐ శాఖ కార్యదర్శి నల్లూరి రామారావు, సహాయ కార్యదర్శి నాతనికోటిలింగం, సీపీఐ నాయకులు, నాతనిరామయ్య, సుబ్బారావు, నల్లూరి నరసింహరావు., బొమ్మల గోపి, నల్లూరి రామస్వామి కుటుంబ సభ్యులు, సిపిఐ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ గెలుపే లక్ష్యం

- పాదయాత్రలో భాగస్వాములు కావాలి
- మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీకాంత్ విజయానికి కృషిచేసిన టిడిపి నాయకులు కార్యకర్తలు అదే ఉత్సాహంతో పనిచేసి 2024లో జరిగే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మార్కాపురం టిడిపి ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు నిచ్చారు. మండల కేంద్రమైన కొనకనమిట్లలో మంగళవారం జరిగిన కొనకనమిట్లమండల టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో గ్రామ కమిటీలు బూత్ కమిటీలు క్లస్టర్ ఇంచార్జీలు యూనిట్ ఇన్చార్జీలు సైనికుల్లా పనిచేయాలని ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ఎండగట్టాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు ధరలు విద్యుత్తు బస్సు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరిసిందని గుర్తు చేశారు. ఒక ఓటు రెండు ప్రయోజనాలు అనే నినాదంతో ఈ నెల 26 నుంచి చేపట్టనున్న పాదయాత్రలో భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన టిడిపి కుటుంబ సభ్యులందరికీ కందుల పాదాభివందనాలు చేశారు. అధ్యక్షత వహించిన టిడిపి మండల అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు విభేదాలను విడనాడి నారాయణరెడ్డి అన్న గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. సమావేశంలో మాజీ ఏఎంసీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య సీనియర్ నాయకులు బట్టు రామారావు పొదిలి మండలటిడిపి అధ్యక్షుడు మిగడ ఓబుల్ రెడ్డి కనకం నరసింహారావు నియోజకవర్గ తెలుగు యువత నాయకుడు గొట్లగట్టు సర్పంచ్ పి సుఖదేవ తాతి రెడ్డి వెంకటేశ్వర రెడ్డిలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుందూరు కాశిరెడ్డి, అంకాల రోశయ్య, భాషాపతి నాయుడు, శ్రీకాం త్‌రెడ్డి, మాజీ సర్పంచి శ్రీనివాసులురెడ్డి, డేవిడ్, గ్రామ బూత్ కమిటీ యూనిటీ క్లస్టర్ ఇంచార్జీలు పాల్గొన్నారు.

పాదయాత్రలో పాల్గొన్న సర్పంచ్

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు మాదిగ సంగ్రమం పాదయాత్రలో వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు పాల్గొన్నారు. మంగళ వారం పాదయాత్ర వెలిగండ్ల ప్రారంభమై మరపగుంట్ల నాగిరెడ్డిపల్లి కొట్టాలపల్లి తదితర గ్రామాల మీదుగా సిఎస్పురం చేరుకుందని అన్నారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మాదిగలను వర్గీకరణ చేస్తామని చెప్పి నమ్మించి మోసం చేసిందని అన్నారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన మాదిగలకు వర్గీకరించి ఆదుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదిమూలపు ప్రకాష్, యేసు, కోటయ్య దానియేలు వైఎస్ఆర్సిపి యువజన నాయకులు నాని పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం వద్దు

సీపీఎం రాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : అసెంబ్లీలో సోమవారం నాడు జరిగిన సంఘటనలు దాని ప్రతిష్టనే దిగజార్చాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. మంగళవారం ఒంగోలు వచ్చిన ఆయన సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలోమాట్లాడారు. వైసిపి ఎమ్మెల్యేలు ప్రతిపక్ష ఎమ్మెల్యే స్వామిపై దాడి చేశారన్నారు.ఇది సరైన చర్య కాదన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రతిపక్షం తొందరపడినా అధికారపక్షం సంయమనంతో ఉండాలన్నారు. జీఓనెం.1 రద్దు చేయాలనేదానిపై చర్చకు నోటీసు ఇవ్వగా దానిపై చర్చకు అంగీకరించకపోవడం సరైనది కాదన్నారు. విలేకర్ల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ రాష్ట్రకమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు పాల్గన్నారు.

ఘనంగా నారా దేవాన్ష్ జన్మదినం

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నారా బ్రాహ్మణి తనయుడు నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా ప్రకాశం జిల్లా కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లోని అన్న క్యాంటీన్ వద్ద తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పేదలుతో కలసి టీడీపీ శ్రేణులు నారా దేవాన్ష్ జన్మదిన కేక్‌ను కట్ చేశారు. ఆయుష్మాన్ భవ అంటూ దీవిస్తూ పేదలకు కేక్ పంచి పెట్టారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆర్థిక సహకారంతో జనసీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 490 మంది పేదలకు అన్న కాంటీన్ ద్వారా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తమ్మినేని శ్రీనివాస్ రెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రాగి జావ విద్యార్థులకు మరింత బలం

- ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ

విశాలాంధ్ర-దొనకొండ: జగనన్న గోరుముద్దలో భాగంగా బుధవారం నుంచి అందిస్తున్న రాగి జావ విద్యార్థులకు మరింత బలాన్ని అందిస్తుందని ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళీ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ ఎస్.సాంబశివరావు సమక్షంలో రాగి జావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీపీ ఉషామురళీ, సర్పంచ్ కొంగలేటి గ్రేస్‌రత్నకుమారి దేవానంద్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజనం పథకంలో సమూల మార్పులు చేసి జగనన్న గోరు ముద్ద పేరుతో పౌష్టికాహారం అందిస్తుందన్నారు. వారం రోజుల్లో 15 రకాల వంటలు, ఐదు రోజులకు గుడ్లు, మూడు రోజులు చిక్కీలుతో పాటు అదనంగా మూడు రోజులు రాగి జావను అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి ప్రభుత్వం ఏడాదికి సుమారు 1900 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. విద్యార్థులు ఈ పథకాన్ని చక్కగా సద్వినియోగం చేసు కోవాలంటూ వారు కోరారు. కార్యక్రమంలో ఎంఈఓ ఎస్.సాంబశివరావు, హెచ్ఎం వీవీ రామాంజనేయులు, పీఎంసీ చైర్మన్ ఇందిరా రాణి, వైస్ చైర్మన్ సుధీర్ ఉన్నారు.

ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలి

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న రాగిజావను తీసుకొని తమ ఆరోగ్యాలను మెరుగుపరుచుకోవాలని ఎంపీడీవో నాసర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్ దోర్నాల నందు ఎంఈఓ బి మస్తాన్ నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు శ్రీమతి డి లతా బాయ్, దోర్నాల మేజర్ పంచాయతీ సర్పంచి చిత్తూరి హారిక, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గంట రమణారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.రక్తహీనత నివారణకు రాగి జావా ఉపయోగపడుతుందని, జడ్పిటిసి సభ్యులు లతా బాయ్ తెలిపారు. విద్యార్థులలో ఐరన్ కాల్షియం లోపాలను నివారించుటకు, రావిజావా ఉపయోగకరంగా ఉంటుందని, సర్పంచి హారిక తెలిపారు. ముఖ్యమంత్రికి కన్వీనర్ ఘంటా రమణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

క్రీడా మైదానాన్ని పరిశీలించిన కదిరి పార్థసారథి

విశాలాంధ్ర-సీఎస్ పురం : మండలంలోని శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా మార్చి 23 నుండి ఆర్‌సిసి అధ్వర్యంలో ప్రకాశం జిల్లా, నెల్లూరు జిల్లాల స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. మంగళవారం క్రీడా మైదానాన్ని కదిరి బాబురావు విద్యాసంస్థల సెక్రటరి కరెస్పాండెంట్ కదిరి పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరు కలిసి మెలిసి అన్నదమ్ములుగా స్నేహ పూర్వకంగా ఆడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి, కదిరి వెంకట నరసయ్య లక్షమమ్మ +2 కళాశాల అభివృద్ధి ఛైర్మెన్ ఇరగని చలపతిరావు, ముడియాలా గోపీ, పాసెం సురేష్, శివ, విజయ్, నాగేంద్ర, రఘు, మను, షరీఫ్, సురేష్ పాల్గొన్నారు.

ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

రాష్ట్ర మంత్రి ఆదిమూలపు సురేష్

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఉగాది పర్వదినం సంధర్భంగా రాష్ట్ర ప్రజలకు, యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలందరికీ రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శోభకృత్ నామ సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. షడ్రుచులతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన తెలుగు సంవత్సర శోభను తెస్తూ కొత్త లక్ష్యాలకు, కొత్త ఆలోచనలకు, ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. ఈ నూతన తెలుగు సంవత్సరంలో రాష్ట్ర ప్రజలకు అంతా శుభం జరగాలని, సమృద్ధిగా వానలు కురవాలని, పంటలు బాగా పండాలని, రైతులకు మేలు కలగాలని సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పల్లెల్లో, పట్టణాల్లో ప్రతి ఇళ్లు కళకళలాడాలని, మన సంస్కృతి, సాంప్రదాయాలు కలకాలం వర్ధిల్లాలని మంత్రి సురేష్ ఆకాంక్షించారు.

- ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : నూతన తెలుగు సంవత్సరం ప్రారంభానికి చిహ్నంగా జరుపుకొనే తెలుగువారి మొదటి పండుగ ఉగాది. నూతన తెలుగు సంవత్సరాది, చైత్రమాసం, పాడ్యమి తిథి, శుక్లపక్షం అన్నీ ఈ పండుగతోనే వస్తాయి. సృష్టి కర్త బ్రహ్మ దేవుడు ఈ రోజు నుంచే సృష్టిని ప్రారంభించినట్లు పురాణాలు తెలియజేస్తున్నాయి. జీవితంలో కష్ట నష్టాలు సుఖ సంతోషాలు తప్పక ఉంటాయని అన్నిటినీ స్వీకరించాలనేదే ఉగాది పచ్చడి సందేశం. ఈ ఉగాది జిల్లా ప్రజలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సరమంతా సుఖ సంతోషాలు అందించాలని కోరుకుంటున్నాను. ఈ శోభాకృత్ ఉగాది పండుగను పంచాంగ శ్రవణం తదితర సాంప్రదాయ కార్యక్రమాలతో మరియు మంచి క్రొత్త లక్ష్యాలతో సంతోషంగా జరుపుకోవాలని కోరుచూ జిల్లా ప్రజలందరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఎంపీ మాగుంట ఒక ప్రకటనలో తెలిపారు.

మాజీమంత్రి శిద్దా రాఘవరావు



విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఈ ఉగాది పండుగతో మీ జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని, శ్రీ శోభ కృత్ నామ సంవత్సర ఉగాది పండగ మీకు శుభం కలిగించి అష్టైశ్వర్యాలు, భోగా భాగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటునట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ పాలనలో రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి బాటలో వున్నదని, రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు చేరువ చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నట్లు శిద్దా రాఘవరావు తెలిపారు. సంక్షేమ, అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా ఉందని ప్రజలందరూ షడ్రుచుల శ్రీ శోభ కృత్ నామ సంవత్సర ఉగాది పండుగ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు శిద్దా రాఘవరావు ఒక ప్రకటనలో తెలియ చేశారు.

ఎమ్మెల్యే బాలినేని

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ప్రజలకు, ప్రజాప్రతినిధులకు అధికారులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు, కర్షకులకు, పాత్రికే యులకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అందరికి, మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అందరికి మంచి జరగాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా ప్రజలకు తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ ఉగాది సందర్భంగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్ శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు సంవత్సరం కొత్త ఏడాదిలో కొత్త ఉత్తేజం, ఉల్లాసం, ఉజ్వల భవిష్యత్తును తెస్తుందని ఆకాంక్షించారు. షడ్రుచులు (తీపి, చేదు, పులుపు, ఉప్పు,కారం, వగరు) లా కష్ట సుఖాల సమ్మేళనంతో ముందుకు సాగాలన్నారు.

టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : శోభకృత్ అంటే శోభను కలిగించేది అని అర్థము. అనగా శోభకృత్ సంవత్స రము జీవితాలలో వెలుగును నింపేది అని అలానే జిల్లా ప్రజలు, రాష్ట్ర ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖః సంతోషాలతో జీవితాల్లో ఆర్థిక అభివృద్ధితో కలకలలాడుతూ ఉండాలని టీడీపీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు, మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ నూకసాని బాలాజీ ఆకాంక్షించారు.

సింగిల్ విండో ఛైర్మన్ పువ్వాడి వెంకట సుజాత రాంబాబు

విశాలాంధ్ర-పామూరు : తెలుగు నూతన సంవత్సరములో సమృద్ధిగా వర్షాలు గురించి పాడిపంటలతో ప్రతి రైతు ఇంట వెలుగులు నింపాలని, సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలు కలిగి ఉండాలని కోరుకుంటూ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలును సింగిల్ విండో ఛైర్మన్ పువాడి వెంకట సుజాత రాంబాబులు తెలియజేశారు.

ఉగాది ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడాలి - జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ

విశాలాంధ్ర- హనుమంతునిపాడు : శ్రీ శోభకృత్ నామ సంవత్సరాది సందర్భేగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు హనుమంతునిపాడు మండల ప్రజలకు హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ మంగళ వారం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దద్దాల నారాయణ మాట్లాడుతూ "ఉగాది" మన తెలుగు వారికి ప్రీతి పాత్రమైన పండుగ "ఉగాది తోనే మనకు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. అలానే సంక్రాంతి నాటికి పంట చేతికి వస్తే ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభమవు తాయన్నారు. ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలు ఆరోగ్యం - ఆనందంతో పాటు సిరిసంపదలను ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్టు హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ తెలిపారు.

వైసీపీ యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్

విశాలాంధ్ర-పామూరు : మండల వైసిపి యువజన అధ్యక్షులు, పట్టణ ఉప సర్పంచ్ యాదాల వెంకట సాయికిరణ్ మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు ప్రజలకు నూతన సంవత్సరం ఉగాదితో మొదలవు తుందని అన్నారు. భక్తి శ్రద్దలతో ఉగాది పర్వదినాన్ని జరుపు కోవాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని యాదాల వెంకట సాయి కిరణ్ ఆకాంక్షించారు.

తెలుగు కుటుంబాలు శోభాయమానం కావాలి -జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఉగాది మన తెలుగు వారికి ప్రీతి పాత్రమైన పండుగ, వసంతం అడుగుపెడుతూనే ఉగాదిని కూడా మోసుకురావడం విశిష్ట దాయకం, ఉగాది తోనే మనకు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది, అందుకే ఉగాది మన తెలుగు వారికి తొలి పండుగ అయింది, సంక్రాంతి నాటికి పంట చేతికి వస్తే ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభమ వుతాయి, మన పండుగలన్నీ ప్రకృతితో పెనవేసుకున్నవే కావడం వల్ల అవి అంత శోభాయమానంగా వెల్లివిరుస్తాయి, శ్రీ శుభకృత్ నామ సంవత్సరం నిష్క్రమిస్తూ శ్రీ శోభకృత్ ప్రవేశిస్తున్న ఈ శుభ ఘడియలలో తెలుగు వారందరికీ నా పక్షాన, జనసేన శ్రేణులు పక్షాన ఉగాది శుభాకాంక్షలు, రైతులు, కార్మికులు, వ్యాపార వాణిజ్యవేత్తలు, విద్యార్థులు ఉపాధ్యా యులు, ఉద్యోగులు, నా సోదర సోదరీమణులందరి జీవితాలు శోభాయమానం కావాలని ఆకాంక్షిస్తున్నాను, వారికి ఆరోగ్యం - ఆనందంతో పాటు సిరి సంపదలను ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఎమ్మెల్యే కావలి నియోజకవర్గ పరిశీలకులు కదిరి బాబురావు తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఆనందగా ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగను ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు.

కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ నియోజకవర్గ ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు శోభ కృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరాది ఉగాది ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని, అందరూ సుఖ సంతోషాలతో ఉగాది పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని, దారపనేని చంద్రశేఖర్ కోరుచున్నారు.

ఎంపీపీ గంగసాని



విశాలాంధ్ర-పామూరు : నూతన సంవత్సరాదిలో వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలు కలిగి, సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో మండల ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ ఉగాది శుభాకాంక్షలు ను ఎంపీపీ గంగసాని లక్ష్మి హుస్సేన్‌రెడ్డి తెలియజేశారు.

వైసీపీ నేత సానా రమణారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు సాన రమణారెడ్డి మంగళవారం తెలుగు సంవత్సరాది శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరు పాడి పంటలతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో సిరి సంపదలతో ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఉగాది పండుగను ప్రజలు కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలన్నారు.

టీడీపీ నేత సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : శ్రీ శోభకృత్ నామ సంవత్సరాది సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హనుమంతునిపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మంగళవారం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ "ఉగాది" మన తెలుగు వారికి ప్రీతిపాత్రమైన పండుగ "ఉగాది తోనే మనకు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. అలానే సంక్రాంతి నాటికి పంట చేతికి వస్తే ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభమవు తాయన్నారు.